




www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం

28 ఆగస్టు 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# మీరాలం చెరువుకు మహర్దశ

**పర్యాటక, వినోద కేంద్రంగా సమగ్ర అభివృద్ధి**

**కుటుంబాలతో రోజంతా గడిపేలా సరికొత్త రూపు**

**ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం**

**బోటింగ్, జల క్రీడలకు అవకాశాల పరిశీలన**

**ఐలాండ్లలో ప్రకృతి ఆధారిత పర్యాటక సదుపాయాలు**

**జూతో అనుసంధానించి ప్రత్యేక పర్యాటక అనుభవం**



హైదరాబాద్: చారిత్రక ప్రాధాన్యం కలిగిన మీరాలం చెరువుకు కొత్త రూపు రానుంది. కుటుంబ సమేతంగా వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ రోజంతా గడిపేలా ఈ ప్రాంతాన్ని పర్యాటక, వినోద కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం మీరాలం చెరువును ఆకస్మికంగా సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువు చుట్టూ చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు నిర్మాణంలో ఉన్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జిని కూడా పరిశీలించారు. మీరాలం చెరువు పునరుజ్జీవం, పరిసర ప్రాంతాల అభివృద్ధి, చెరువులోని ఐలాండ్ల అభివృద్ధి, ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం వంటి అంశాలను

(మిగతా 2వ పేజీలో)



# ముంచెత్తిన మృత్యు ప్రవాహం



## నేపాల్‌లో 392కు చేరిన మృతుల సంఖ్య

**30 దేశాలకు చెందిన 1,500 మందికిపైగా గల్లంతు**

**ఆచూకీ లేని వారిలో 288 మంది భారతీయులు**

**గల్లంతైన వారిలో కొందరు తెలుగువారూ..**

**టిబెట్‌లోనూ వరద, బురద బీభత్సం**

**కొనసాగుతున్న సహాయక, గాలింపు చర్యలు**

కాఠ్‌మాండూ: నేపాల్‌లో వరద, బురద సృష్టించిన విధ్వంసం అంతకంతకూ వెలుగులోకి వస్తోంది. ఎక్కడ చూసినా మృత్యువు ఛాయలే కనిపిస్తున్నాయి. గురువారం వెలుగులోకి వచ్చిన దృశ్యాలు విపత్తు తీవ్రతను కళ్లకు కట్టాయి. రసువా జిల్లాలో కొండచరియలు, మంచు, రాళ్లు, శిథిలాలు లిండే నదీ ప్రవాహానికి అడ్డుగా నిలవడంతో అక్కడ తాత్కాలికంగా భారీ నీటి నిల్వ ఏర్పడింది. ఆ అడ్డంకి ఒక్కసారిగా తొలగిపోవడంతో వరద, బురద ఉధృతంగా దిగువ ప్రాంతాలపైకి దూసుకొచ్చింది. భోటే కోశీ, త్రిశూలి నదుల్లో ప్రవాహం ఒక్కసారిగా పెరిగి పలు జిల్లాలను ముంచెత్తింది. భారీ ప్రవాహానికి భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీసిన ప్రజలను సైతం వరద ప్రవాహం చుట్టుముట్టింది. జంతువులు, చెట్లు సైతం వరదలో కొట్టుకుపోయాయి. ఈ విపత్తు ప్రభావం టిబెట్‌పైనా తీవ్రంగా పడింది. భారీగా వరద నీరు, బురద పోటెత్తడంతో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో కలిపి మృతుల సంఖ్య గురువారానికి 392కు చేరింది. గల్లంతైన వారి సంఖ్య 1,468గా అధికారులు వెల్లడించారు. నేపాల్‌లోనే ఇప్పటివరకు 389 మృతదేహాలు లభ్యమయ్యాయి. టిబెట్‌లో మరో ముగ్గురు మృతి చెందారు. నేపాల్‌లో

(మిగతా 2వ పేజీలో)




## ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేదే అధికారం..
## కానీ తగ్గిన సీట్లు: మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే

**ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 326 సీట్లు వస్తాయని అంచనా**

**జనవరి సర్వేతో పోలిస్తే ఎన్డీయే కూటమికి 26 సీట్లు తగ్గుదల**

**ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీకి 49 శాతం మంది మద్దతు**

**ఇండియా కూటమికి 185 స్థానాలు దక్కుతాయని వెల్లడి**



## సోదరుడు కేటీఆర్‌పై కవిత తీవ్ర అసంతృప్తి

**రాఖీ పండుగకు కూడా అందుబాటులో ఉండకపోవడంపై ఆవేదన**

**ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని భావోద్వేగ వ్యాఖ్య**

**బీఆర్‌ఎస్‌లో అంతర్గత సంక్షోభం వల్లే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శ**

**హరీశ్ రావు బీజేపీ మద్దతుతో పార్టీని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపణ**

### నేపాల్ వరదలు.. ఏపీ, తెలంగాణకు చెందిన

# 29మంది గల్లంతు

**నేపాల్ వరదల్లో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల యాత్రికులు**

**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మంది గల్లంతు**

**యాత్రికుల భద్రతపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమీక్షలు**

**బాధితుల సహాయం కోసం ఢిల్లీలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు**

**కేంద్ర ప్రభుత్వం, రాయబార కార్యాలయాలతో సమన్వయం**



నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల యాత్రికులను తీవ్ర కష్టాల్లోకి నెట్టాయి. ఈ విపత్తు కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు, తెలంగాణకు చెందిన 22 మందితో సహా మొత్తం 29 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు గురువారం తెలిపారు. వీరిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు యాత్రికుల ఆచూకీ తెలియరాలేదని, మరో 34 మంది సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. కర్నూలు-ఆదోనికి చెందిన నలుగురు టిబెట్‌లో క్షేమంగా ఉండగా, తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు ఖాట్మండులో సురక్షితంగా ఉన్నట్లు రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీ) ద్వారా సంప్రదించి నిర్ధారించుకున్నారు. గల్లంతైన ఏడుగురిలో చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరుకు చెందిన వారున్నారు. వీరిలో ముగ్గురు ఈశా ఫౌండేషన్ నిర్వహించిన యాత్రలో పాల్గొన్నారని, వారి ఫోన్లు స్విచ్ ఆఫ్

(మిగతా 2వ పేజీలో)



# పాలిటెక్నిక్ విద్యార్థులపై ఎందుకీ ఉక్కుపాదం?

**విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా?.. హరీశ్‌రావు ఆగ్రహం**

**ఆందోళన చేస్తున్న వారి గొంతు నొక్కుతారా? అని ప్రశ్న**

**జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్**

**ఏపీ, ఢిల్లీ తరహాలో నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచన**

**విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడమే తప్పా? అంటూ నిలదీత**

**హనుమకొండ కలెక్టరేట్ వద్ద ధర్నా.. అరెస్టు**

వరంగల్: పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా వెళ్లిన మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చర్యపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా? తమ సమస్యలపై ఆందోళన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొక్కుతారా?” అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీవో 97ను వెంటనే రద్దు చేసి,

(మిగతా 2వ పేజీలో)



## పండుగ వారి అపురూప వేడుకలో పైళ్ళ ఆత్మీయ ఆశీర్వాదం..!

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం తాజ్ పూర్ గ్రామానికి చెందిన పండుగ భాగ్యమ్మ- శ్రీనివాసుల కుమారుడు బిఆర్ఎస్ యువజన నాయకులు పండుగ సందీప్- హారతి ల నిన్న జరిగింది వివాహం ఈ సందర్భంగా ఈరోజు వారి నివాసంలో వెళ్లి నూతన వధూవరులని ఆశీర్వదించిన మన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్క రాఘవేందర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ బల్లులు మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ వార్డు మెంబర్ యువజన నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### సోదర సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే రక్షాబంధన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటూ -రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు



భారతీయ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్న గొప్ప ఆచారం అన్న తమ్ముడు తమ అక్క చెల్లెళ్లకు ఎల్లవేళలా అండగా నిలబడతారని భరోసా నింపే ఈ రక్షాబంధన్ సోదర భావంతో ప్రేమ అనురాగాలతో జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా నా రాష్ట్ర ప్రజల మధ్య సహోదర భావం మరింతగా పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు**
**డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్**



### సోదర సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే రక్షాబంధన్ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరుకుంటూ - రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

భారతీయ సంస్కృతిలో అనాదిగా కొనసాగుతూ వస్తున్న గొప్ప ఆచారం అన్న తమ్ముడు తమ అక్క చెల్లెళ్లకు ఎల్లవేళలా అండగా నిలబడతారని భరోసా నింపే ఈ రక్షాబంధన్ సోదర భావంతో ప్రేమ అనురాగాలతో జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా యాదాద్రి జిల్లా ప్రజల మధ్య సహోదర భావం మరింతగా పరిఢవిల్లాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ భువనగిరి మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష- శ్రీనివాస్**





## మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవం.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 27

చౌటుప్పల మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ లో ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గురువారం శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి అమ్మవారికి మహిళలు బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి రామాలయం పురవీధుల గుండా వెళ్లి శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం చౌటుప్పల కర్చీరు వద్ద శ్రీ శ్రీ మద్దెలమ్మ మాత నాట్య కళామండలి వారి సౌజన్యంతో సారంగధర యక్షగానం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, బడుగు జయప్రకాష్, గోశిక అంజయ్య, వనం రాజు, చిక్క నరహరి, గోశిక కరుణాకర్, పెద్ది కృష్ణ, కందగట్ల ఆనంద్, పిల్లలమర్రి యాదగిరి, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, గోశిక పాండు, శాంతి శ్రీ, కోడి వనిత, బడుగు పావని, గడ్డం పద్మశ్రీ, గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు, గోశిక రవి, గజం బృహ మహర్షి, కోడి నరసింహ, పాల్గొనడం జరిగింది..

# స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుక

### - ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హాస్య నటులు బాబు మోహన్- కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





రామంతపూర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి

రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల పట్టభద్రుల దినోత్సవ వేడుక హబ్సిగూడ వేమూరి బంక్వ్యాట్ హాల్ లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రిన్సిపల్, అధ్యాపకులు గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, ప్రముఖ హాస్య నటులు బాబు మోహన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు

### కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ

ఈ గ్రాడ్యుయేషన్ డే నివేదికపై మీ అందరితో మాట్లాడడం నాకెంతో గర్వంగా ఉంది మొదటి రోజు కాలేజీలో అడుగుపెట్టినప్పుడు మీ అందరిలో ఎన్నో భయాలు సందేహాలు ఎన్నో ఉండొచ్చు కానీ ఈరోజు మీరు జ్ఞానంతో ఆత్మవిశ్వాసంతో ఈ ప్రాంగణం నుండి బయట ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారు. ఈ ప్రయాణంలో మీకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

కేవలం పుస్తకాలలోని చదివే కాకుండా జీవితాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పించినందుకు మీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుసుకోవచ్చు అని అన్నారు.

### మాజీ మంత్రి, హాస్య నటులు బాబు మోహన్ మాట్లాడుతూ

ఈరోజు నల్లటి గౌన్లు, చేతిలో పట్టాలతో ఇక్కడ మురిసిపోతున్న నా ప్రియమైన పట్టబద్ధులారా అందరికీ నా హృదయపూర్వక అభినందనలు అని అన్నారు. ఈరోజు మీ జీవితంలో అత్యంత మధురమైన రోజు ఎన్నో ఏండ్ల మీ కష్టం, రాత్రి పగళ్ళు మీరు చేసిన పట్టుదల, పరీక్షల నాటి ఒత్తిడి, వీటన్నిటికీ ప్రతిఫలమే ఈరోజు మీ చేతిలో ఉన్న పట్టా ఈ విజయం కేవలం మీది మాత్రమే కాదు మీ వెనక ఉండి మిమ్మల్ని నడిపించిన మీ విద్య నేర్పిన గురువులది, తల్లిదండ్రులది, ప్రియమైన విద్యార్థులారా ఈరోజుతో మీ విద్యార్థి జీవితంలోని ఒక అధ్యాయం ముగిసింది రేపటి నుండి సరికొత్త ప్రపంచంలోకి మీరు అడుగు పెట్టబోతున్నారు ఆల్ ద బెస్ట్ అని తెలిపారుఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు స్ఫూర్తి విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# లక్ష్య సాధనకు కృషి, పట్టుదల అవసరం

### ఉచిత పోలీస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.. జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్.



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 27:

కృషి పట్టుదల ఉంటే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామని జగిత్యాల రూరల్ సిఐ దామెర సుధాకర్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పోలీసు శిక్షణ శిబిరాన్ని రూరల్ సీఐ సుధాకర్ సందర్శించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ప్రణాళికాబద్ధంగా చదవడంతో పాటు శారీరక కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించినట్లయితేనే పోటీ పరీక్షలో విజయం సాధించగలుగుతారని వివరించారు. ఈ మూడు నెలల కాలంలో ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా ఉద్యోగం సాధించాలనే పట్టుదల ఉండాలన్నారు. పోలీసు వృత్తి అనేది సమాజంలో ఒక బాధ్యత గల ఉద్యోగం అని దీన్ని సాధించడానికి శారీరక శ్రమతో పాటు విషయ పరిజ్ఞానం, క్రమశిక్షణ కఠోర పరిశ్రమ కూడా అవసరమని తెలిపారు. ఎంతోమంది గ్రామీణ యువకులకు పోలీస్ ఉద్యోగం మీద మక్కువ ఉన్నప్పటికీ ఆర్థిక భారంతో కూడిన కోచింగ్ తీసుకోలేని పరిస్థితిలో వారి పోలీస్ ఉద్యోగం కల నెరవేరడం లేదన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో వాల్మీకి ఆవాసం ద్వారా హైదరాబాద్ స్థాయిలో శిక్షణనిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. దేశ సేవ, సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో శిక్షణ పొందడానికి వచ్చిన యువకులు క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాస కార్యదర్శి మదన్మోహన్రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, చంద్రశేఖర్, బొమ్మెర సత్యనారాయణ, సురేష్, సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో 20 వార్డు లో రూ.53.52 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 27

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల సమగ్ర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, నూతన భవనాల నిర్మాణం కోసం రూ.53.52 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలకు పరిపాలనా ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగింది.గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను కౌన్సిల్‌కు వివరించారు. అనంతరం అజెండా అంశాలపై చర్చ ప్రారంభం కాగా ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

### ఓటర్ల జాబితాపై ఏకగ్రీవ తీర్మానం

సమావేశంలో కౌన్సిలర్లు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. వార్డుల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా, వార్డు సరిహద్దులకు లోబడి ఓటర్ల జాబితా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. జాబితా సవరణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.కీలక అభివృద్ధి పనులకు నిధుల ప్రతిపాదనలు పురపాలక సంఘ అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ నిధుల కింద రూ.38 కోట్లతో బహుళ ప్రయోజనాల భవనం, గాంధీ పార్క్ టౌన్ హాల్, వాణిజ్య సముదాయం నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. నూతన మున్సిపల్ భవనానికి రూ.9.65 కోట్లు, ఘన వ్యర్థాల నిర్వహణకు రూ.2.64 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు.ఇందులో చెత్త నిర్వహణ కేంద్రం, శ్మశానవాటికల అభివృద్ధి పనులు ఉన్నాయి.20 వార్డుల్లో 34 రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, ఉత్సవ ఏర్పాట్ల కోసం రూ.1.90 కోట్లు, వీధి దీపాల నిర్వహణకు రూ.50 లక్షలు, పారిశుధ్య పనులు, భద్రతా పరికరాల కోసం రూ.44 లక్షలు ప్రతిపాదించారు. వేసవిలో తాగునీటి సరఫరా కోసం రూ.36 లక్షలు, ప్రజాప్రతినిధుల భత్యాలు, శిక్షణకు రూ.3.23 లక్షలు కేటాయించాలని నిర్ణయించారు.

### ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతాం

చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో అన్ని రంగాల్లో ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, కౌన్సిలర్లు, అధికారుల సహకారంతో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 27

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా రాఖీ ఆకారంలో కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ దృశ్యం పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమానురాగాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను పాఠశాల యాజమాన్యం అభినందించింది.



## కిష్టంపేట లో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో గురు వారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కొత్త కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులందరికీ పాత కార్డుల స్థానంలో ప్రభుత్వం ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందేందుకు ఈ డిజిటల్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రతిభ, వార్డ్ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ లో వృక్షబంధన కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 27కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా జగిత్యాల జిల్లా కేజీబీవీ రాయికల్ ఉప్పుమడుగు పాఠశాలలో విద్యార్థినిలకు మొక్కల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ మదర్ ట్రీని ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రక్షాబంధన్ కార్యక్రమం సందర్భంగా మొక్కల ఆకులు, పువ్వులతో రాఖీలు తయారు చేసి చెట్లకు రాఖీలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.శోభారాణి , జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది....



## ప్రగతిలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 27:జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడితో, ఆత్మీయతతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధాలకు, పరస్పర రక్షణకు ప్రతీక అని అన్నారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి పండుగల నిర్వహణ ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే, ప్రతి విద్యార్థిలో దేశభక్తి, సేవాభావం పెంపొందాలని, భవిష్యత్తులో దేశ రక్షణలో కూడా విద్యార్థులు భాగస్వాములు కావడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల బాధ్యత, క్రమశిక్షణ, త్యాగనిరతి వంటి విలువలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అల్పాహార వితరణ

### వృద్ధులకు ఆసరాగా నిలవడమే మా సంస్థ లక్ష్యం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ముదియాన నివాసి స్వర్గీయ ఆశ అగర్వాల్ పుణ్య తిథి సందర్భంగా పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులు, సమితి సభ్యులు ఆశ అగర్వాల్ కు ఘన నివాళులర్పించారు



## రీ సర్వే పనులను పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

### నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 27

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఉప్పు మడుగ గ్రామంలో గురువారంరోజున నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రైతులు, గ్రామస్థుల అడిగిన సందేహాలకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, సర్వేయర్ లు , రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి పోలీసుల ఆధ్వర్యంలో మహిళా భద్రత బాలల పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు.

### మహిళల భద్రత మనందరి బాధ్యత -- ప్రతి చిన్నారి రక్షణ మన సమష్టి కర్తవ్యం.

### భద్రత- గౌరవం- రక్షణ - న్యాయం







యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా భద్రత మరియు బాలల పరిరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు, బాలికలు మరియు చిన్నారులకు సురక్షితమైన, భయరహిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, ప్రమాదాలను గుర్తించే సామర్థ్యం, అప్రమత్తత మరియు తమ హక్కులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు మహిళలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలతో నేరుగా మాట్లాడి మహిళలపై వేధింపులు, గృహ హింస, సైబర్ నేరాలు, బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ మరియు మహిళలు, బాలలపై జరిగే ఇతర నేరాల నివారణపై అవగాహన కల్పించారు.అలాగే పిల్లలు ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించేలా సురక్షితమైన మరియు అసురక్షితమైన స్పర్శ, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ వేధింపులు, ఆన్‌లైన్‌లో అపరిచితుల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.మహిళలు, బాలలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా, ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవను వినియోగించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనిపించిన వెంటనే స్పందించాలని పోలీసులు సూచించారు. నేరాన్ని చూసి మౌనం వహించడం నేరస్తులకు ధైర్యాన్నిస్తుందని, సకాలంలో సమాచారం అందించడం ద్వారా నేరాలను అడ్డుకోవడంతో పాటు బాధితులను రక్షించవచ్చని వివరించారు.మహిళలు మరియు బాలలపై జరిగే నేరాల పట్ల జీరో టాలరెన్స్ విధానంతో యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని, మహిళలు గౌరవంగా, నిర్భయంగా జీవించేలా మరియు ప్రతి చిన్నారి సురక్షిత వాతావరణంలో ఎదిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 27జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీలు అందరూ సోదర భావంతో తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం అందరం ఎంతో సంతోషంగా జరుపుకుంటున్న పండుగ రాఖీ పౌర్ణమి లేదా రక్షాబంధన్. 'రాఖీ' అనగా రక్షణ బంధం. ఇది అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే పవిత్రమైన ప్రేమానురాగాలకు శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటాము. ఈ రోజున అక్కాచెల్లెళ్లు తమ సోదరుల క్షేమం కోరుతూ వారి చేతికి రాఖీ కడతారు. అన్నదమ్ములు తమకు తోడుగా ఉంటామని, రక్షణగా నిలుస్తామని వాగ్దానం చేస్తూ కానుకలు ఇస్తారు. ఈ పండుగ కేవలం కుటుంబానికి మాత్రమే పరిమితం కాదు. "నేను నీకు రక్ష – నీవు నాకు రక్ష – మనమంతా సమాజానికి, దేశానికి రక్ష" అనే విశాలమైన భావనను ఇది మనకు నేర్పుతుంది. కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా ఉండాలనే మానవత్వాన్ని చాటుతుంది. ఎక్కడో ఉన్నా, ఏడాదికోసారైనా ఈ పండుగ రోజు తోబుట్టువులు కలుసుకుని తమ ఆప్యాయతను పంచుకుంటారు. ఈ బంధం మనలో నమ్మకాన్ని, సంతోషాన్ని నింపుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీత రాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.





### చింతకింది వారి అపురూప వేడుకలో శ్రీహరి గారి ఆత్మీయ ఆశీర్వాదం.!

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం జైహింద్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చింతకింది ఉష – కృష్ణయ్య కుమారుడు భానుచందర్– తనుశ్రీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్, మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి,బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం, డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి, విజన్ ఆంధ్ర పాత్రికేయులు సికిలమెట్ల ప్రభాకర్, రిపోర్టర్ సిహెచ్ సుధాకర్, చిలువేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### మృతి చెందిన గుమ్ముల భీమయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

### -తోటి మున్సిపల్ సిబ్బంది రూ.16,500 ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ ఆగష్టు 27

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో ఫిట్టర్‌గా విధులు నిర్వహించిన గుమ్ముల భీమయ్య మృతి చెందడం పట్ల మున్సిపల్ అధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది అందరూ కలిసి భీమయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.16,500/- ఆర్థిక సహాయాన్ని అందించారు. భీమయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ, భీమయ్య మున్సిపాలిటీలో తన విధులను నిబద్ధతతో నిర్వహించారని, ఆయన సేవలను ఎప్పటికీ గుర్తు చేసుకుంటామని తెలిపారు.



# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

వార్తమిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 27:

ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు పట్టణంలో, మండలం లో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని పాత బస్టాండ్ లోని ప్రతి దుకాణం తిరుగుతూ రక్షాబంధన్ ఉత్సవాలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా హిందూ ధర్మ జాగరణ వారి సమితి ఆధ్వర్యంలో బస్టాండ్ ఏరియాలో ప్రతి దుకాణం తిరుగుతూ రక్షాబంధన్ ఉత్సవం నిర్వహించా రు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పూర్వము దేవతలు రాక్షసులపై విజయము పొందడానికి దేవేంద్రునికి సచిదేవి రక్షాబంధన కావించి విజయం చేకూర్చాలని ఆశీర్వదించి పంపినట్లు గుర్తు చేశారు. కలి యుగంలో అధర్మంపై ధర్మం విజయము చేకూర్చుటకై ధర్మ జాగరణ సమితి సభ్యులు కృషి చేస్తూ రక్షాబంధన చేసి హిందువుల రక్షణకు సంఘటన చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ సమితి సభ్యులు ఇందులో భాగంగా ధర్మజాగరణ కార్యకర్తలు ఆకుదారి లక్ష్మీనారాయణ రామ టెంకి దుర్గారాజు పైడిమల్ల అరుణ్ కుమార్ చెలిమిటి చంద్రమౌళి కుమార్ జనార్ధన్ దుస్స రాజన్న కొంతం రాజు, ఆర్ఎంపి వైద్యులు తిప్పని శ్రీనివాస్, గాజుల శంకర్, అయిల్ల లక్ష్మణ్, ఎండి మతిన్ ఖాన్, వ్యాపారస్తుల అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, వ్యాపార స్తులు పాల్గొన్నారు

## అమ్మాయిలపై దాడులను అరికట్టాలి -- కఠినమైన మహిళా రక్షణ చట్టాలు అమలు చేయాలి

### చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ఎఫ్ఐ గర్ల్స్..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 27

ఆడపిల్లలకు సమాజంలో సంపూర్ణ రక్షణ కల్పించడంతో పాటు, వారు స్వేచ్ఛగా చదువుకొని తమ జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల గర్ల్స్ కన్వీనర్ పల్సం సృజన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో,ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినులతో కలిసి చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాయిలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ మరింత కఠినంగా వ్యవహరించాలని కోరారు.అమ్మాయిలకు ఒక అన్నగా అండగా నిలిచి, వారి భద్రతకు భరోసా కల్పించాలని సీఐ ని కోరారు. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడే వారిలో చట్టం పట్ల భయం కలిగే విధంగా కఠినమైన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ జరుగుతున్న బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు చేయకుండా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాల్యవివాహాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆడపిల్ల అంటే ఇంటికే పరిమితం కావడం కాదు.. ఆకాశమే హద్దుగా చదువుకొని, తన కాళ్లపై తాను నిలబడి, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు ఆమెకు ఉంది” అని విద్యార్థినీలు పేర్కొన్నారు.ఆడపిల్ల పుట్టడాన్ని భారంగా భావించే ఆలోచనలను సమాజం నుంచి తొలగించి, ప్రతి బాలికకు విద్య, స్వేచ్ఛ, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నలంద డిగ్రీ కళాశాల కమిటీ విద్యార్థినీలు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ ,తిగుళ్ళ శ్రీనివాస్ మండల నాయకులు సుర్వి అరవింద్, పోలేపల్లి మల్లేష్ విద్యార్థినిలు చంద్రిక, శ్రీవల్లి,పావని ,శిరీష, దీప,విద్యార్థినిలు పాల్గొన్నారు...

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆర్చి ప్రారంభోత్సవం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 27 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో కీర్తిశేషులు మాజీ చౌటుప్పల్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గోపగోని సుజాత జ్ఞాపకార్థం వారి భర్త మాజీ చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్ 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి దేవస్థానం ఆర్చి ని గురువారం తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్చిప్రారంభోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చౌటుప్పల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా తన సతీమణి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నా సతీమణి జ్ఞాపకార్ధంగా అమ్మవారికి ఆర్చి నిర్మించడం జరిగిందని అన్నారు.తన తండ్రి గొప గోని బుచ్చయ్య జ్ఞాపకార్థం బంగారిగడ్డ స్మశాన వాటికలో పట్టణంలో ఇల్లు లేని వారికి దినాల వరకు నివాసం ఉండే విధంగా రెండు గదులు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యవర్గం, చౌటుప్పల్ పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు..



## తాజ్ పూర్ గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం.. సర్పంచ్ సంచలన నిర్ణయం!

### పాలకవర్గ సభ్యుల సౌకర్యార్థం స్టీల్ వాటర్ బాటిల్ల ఏర్పాటు.!

### పర్యావరణ పరిరక్షణకు ఆచరణాత్మక చర్యలు తీసుకున్న- సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

యాదాద్రి మన వార్తా మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధించి సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్, ప్లాస్టిక్ రహిత తాజ్పూర్ గ్రామం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ వారు తీర్మానించిన తక్షణమే గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యుల సౌకర్యార్థం ప్లాస్టిక్ వాటర్ బాటిల్ లకు బదులుగా నాణ్యమైన స్టీల్ వాటర్ బాటిల్లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ఆచరణాత్మక చర్యలు తీసుకుంటున్న సర్పంచ్ గారి నిర్ణయానికి పలవర్గ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు



వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను





కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!



విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కీల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళ్ళు ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు “వర్చువల్ అరెస్ట్”లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది. తమ పేరును క్లియర్ చేసుకోవడానికి చెల్లింపులు చేయడం ద్వారా సహకరించకపోతే బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తామని బెదిరించారు. ఆరోపణలు, నిరంతర బెదిరింపులతో భయపడి ఆ జంట పలు దఫాలుగా రూ.90.50 లక్షలు, ఆ తర్వాత మరో రూ.50 లక్షలు మోసగాళ్ల అకౌంట్‌కు బదిలీ చేశారు.